


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,19 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## పెద్దవం, ఐపంగిడీ గ్రామాల్లో
# కలెక్టర్ కీర్తి చేకూరి పర్యటన

– వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా శాంపిల్స్ సేకరణ

– వ్యాధిపై ఆందోళన అవసరం లేదు – రైతులకు కలెక్టర్ కీర్తి చేకూరి భరోసా



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** :ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో పశువులచికిత్స కొనసాగింపు జరుగుతోందని, ఇందు కోసం ప్రత్యేక వైద్యుల బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి తెలిపారు. గురువారం సాయంత్రం కొవ్వూరు నియోజక వర్గం పరిధిలోనీ పెద్దవం, ఐ.పంగిడీ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి రైతులతో ముఖాముఖి సంభాషించి, వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ,గేదెల వ్యాధి నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పశువుల పేడ పరీక్షల్లో B.coli మరియు పొట్ట జలగ వ్యాధి నిర్ధారణ అయ్యిందన్నారు.గేదెలకు చికిత్స చేయడం కొనసాగుతోందనీ, ఇప్పటికే కొంతమేరకు సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయని, వ్యాధి లక్షణాలు తగ్గడం గుర్తించినట్లు వైద్యులు తెలియ చేయడం జరిగిందనీకలెక్టర్ రైతులకి వివరించారు.ఈ సందర్భంగా గేదెలలో కనిపించిన వ్యాధి లక్షణాలకు సంబంధించిన చికిత్స జరుగుతుందని, మరిన్నిల్యాబ్ పరీక్షల కోసం నమూనాలు సేకరించబడినట్లు , రెండు మూడు రోజులలో వాటి వివరాలు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.విజయవాడపశువైద్య జీవవిజ్ఞాన పరిశోధన సంస్థ (విబిఆర్ఐ)ప్రత్యేక నిపుణుల బృందం పర్యవేక్షణలో పశువులపై చికిత్స వ్యాధి తీవ్రత తదితర అంశాలపై కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్షించడం జరిగింది. బుధవారం పెద్దవంగ్రామంలో మృతి చెందిన గేదెకు విజయవాడ నుండి వచ్చిన జాయింట్ డైరెక్టర్ డా.చంద్రమౌళి ఆధ్వర్యంలో శవపరీక్షలు

- తరువాయి 2లో..

## సాగునీటి చెరువుల
# అభివృద్ధికి చర్యలు

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్** : జిల్లాలోని సాగునీటి చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సాగునీటి చెరువుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మరమ్మత్తులు, ఆధునికీకరణ, నీటి నిల్వల సామర్థ్యం పెంచడం (రిపేర్, రేన్నోవేషన్, రిస్టోరేషన్ –ఆర్.ఆర్.ఆర్) పథకంపై గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఇరిగేషన్, ప్రణాళిక, వ్యవసాయం, బీసీ కార్పొరేషన్, పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. భూగర్భ జలాల శాతాన్ని పెంచడం,ఆయకట్టు స్థిరీకరణ ,ఆయకట్టును పెంచడంద్వారా సమగ్రాభివృద్ధి సాధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టాయన్నారు.ఈపథకం ద్వారా సాగునీటి చెరువులకు మరమ్మత్తులు, ఆధునికీకరణ, నీటి నిల్వల సామర్థ్యం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పథకం అమలలో భాగంగా కాకినాడ జిల్లాలో తొలిదశ కింద 50 సాగు నీటి చెరువులను గుర్తించి,ఈచెరువులకు సంబంధించిన సమగ్ర వివరాలను సేకరించేందుకు ఇరిగేషన్, వ్యవసాయం, ప్రణాళిక,సర్వే ఇతర శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి సాగునీటి చెరువుల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీవో పీ. త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఏ ఏపీవో, ఇన్చార్జి పాడా పీడీ పీ.వేణుగోపాలరావు, సర్వే ఏడీ శ్రీనివాసు, ఇరిగేషన్ డీఈలు ఎ.రవికుమార్,సంతోష్ కుమార్, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నడు లేని విధంగా
## మన నియోజకవర్గం నుండి
# రాష్ట్ర స్థాయిలో పదవులు

-సామాన్యులకు అందుబాటులో ఉండేలా సొసైటీలు ఏర్పాటు

-ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : ఎన్నడు లేని విధంగా మన రంపచోడవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర కమిటీలో3గురు వ్యక్తులకు అరు దైన స్థానం దక్కడంకూటమి ప్రభుత్వం నియమ నిబద్ధతని స్థానిక ఎమ్మెల్యే మిరియాలశిరీష భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైనరాజవొమ్మంగి లో నూతనంగా మండల సొసైటీ అధ్యక్షులుగా ముప్పన డింబ కేశ్వర రావు( కేశవ్), మరో ఇద్దరు డైరెక్టర్లు మద్దేసు గంగయ్య, విషమశెట్టి చిట్టమ్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కమిటీలో ఇండస్ట్రీ డెవలప్మెంట్ డైరెక్టర్ గా గొల్లపూడి పెద్దిరాజు, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గా గొర్ల సునీత, మైనార్టీ సెల్ డైరెక్టర్‌గా మారేడుమిల్లికి చెందిన

- తరువాయి 2లో..



# వాడపల్లి దేవస్థానం
# చైర్మన్ వెంకట్‌రాజు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకట రాజుగబ్బర్‌సింగ్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొత్తపేట నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు హార్శతి రేఖలు వ్యక్తం చేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీకి చేసిన సేవలు గుర్తించి వెంకటరాజును వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా సిపర్సు చేశారు. తెలుగుదేశం పార్టీకి చేసిన సేవకు సత్కారంగా పార్టీ కార్యకర్తలు ఆనందంవ్యక్తం చేస్తున్నారు .తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ జెండా ఆత్రేయపురం మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి గ్రామాల్లో ఐక్యత తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి వెంకట రాజు విశేషంగా కృషి చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆత్రేయపురం మండలంలో ఏడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సర్పంచ్లుగా ఎన్నికయ్యేందుకు కృషి చేసిన సేవలు పార్టీ అధిష్టానం గుర్తించింది. కూటమి ప్రభుత్వ అధికారం లోనికి వచ్చినప్పటి నుంచి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా చేపట్టడంతో పాటు,కోనసీమ తిరుమలవాడపల్లి ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుకు ఏడాదికాలంగా వెంకటరాజు విశేషంగా కృషి చేస్తున్నారు.

- తరువాయి 2లో..

# నేడే శ్యామ్‌కు రోటరీ గోల్డ్ పురస్కారం



కాకినాడ, మేజర్ న్యూస్ : బేసిక్ ఎడ్యుకేషన్ మరియు లిట్రసి మాసోత్సవాల సందర్భంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 7 గంటలకు రోటరీ క్లబ్‌లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత జి.శ్యామును రోటరీ గోల్డెన్ జూబ్లీ పురస్కారంతో ఘనంగా సత్కరించనున్నారు. ఈ సన్మాన సభకు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహిస్తారు. యువతీ యువకులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడంలో శ్యామ్ చూపించిన ప్రతిభ దేశవ్యాప్తంగా అనేక రికార్డులను నమోదు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీలో అద్భుత ఫలితాలను సాధించిన సంస్థ శ్యామ్ ఇనిస్టిట్యూట్ కొత్త చరిత్రను నమోదు చేసింది. సుమారు 4,500 కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 75 శాతం పైగా అభ్యర్థులు పోలీస్ విభాగంలో విజయం సాధించడం గొప్ప విషయం. అయితే రాష్ట్రస్థాయి ర్యాంకులు కూడా శ్యామ్ ఇన్స్టిట్యూట్ సొంతం చేసుకోవడం అద్భుతం అని పలువురు ప్రశంసించారు. జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు సైతం ప్రత్యేకంగా శ్యామ్ ను అభినందించడం విద్యార్థులకు ఎంతో ఆనందాన్ని కలుగజేసింది. సామాజిక సేవలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్‌కు లక్ష రూపాయలు అందజేసి తన వంతు కర్తవ్యాన్ని శ్యామ్ నెరవేర్చుకున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం, శిక్షణలో వస్తున్న ఆధునిక విద్యా విధానం అందుబాటులోకి తీసుకురావడం, వాటిని విద్యార్థులకు అందజేసి శిక్షణలో మరింతగా రాణించేలాగా సహకరించడం శ్యామ్‌లోని ప్రధాన లక్ష్యంగా మనం గమనించవచ్చు. ఉపాధి కల్పన ఉపాధ్యాయుడిగా విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రత్యేక ప్రశంసలను పొందిన శ్యామ్‌కు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం జరుగుతుండడం పట్ల సభ్యులతో పాటు శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని విద్యార్థులు కూడా తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి : జిల్లా పిడి ఝాన్సీ రామ్ పడాల్

– శిశు మరణాలు జరగకుండా ఎర్లీ రిజిస్ట్రేషన్ నమోదు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం జీఓ ఎంఎస్ నెంబర్ వన్ తీసుకు వచ్చిందని దీనిపై రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ద్వారా బాల్య వివాహాలు నిర్మూలించవచ్చని అల్లూరి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ( ఐ సి డి ఎస్ పి డి)ఝాన్సీ రామ్ పడాల్ అన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంకు తనిఖీ నిమిత్తం వచ్చిన ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. దీనిపై జిల్లాకలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు అన్నారు. డ్రాపౌట్స్‌ను నియంత్రిస్తే బాల్యవివాహాలు అరికట్ట వచ్చు అన్నారు. బడి ఈడుపిల్లలు బడిలోనే ఉండేలా చూసినట్లయితే 18 ఏళ్ల వరకు విద్యను కొనసాగిస్తారు అన్నారు. తద్వారా బాల్య వివాహాలు అరికట్ట వచ్చు అన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్, ఏ ఎన్ ఎం, అంగన్వాడీ టీచర్, మహిళా సంఘం నుండి కొంతమంది, గ్రామం నుంచి కొందరు కమిటీ గా ఏర్పడి నెలలో మొదటి, మూడో శుక్రవారం వీటిపై చర్చించినట్లయితే గ్రామ స్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చి అలా కానీ ఎడల పై స్థాయిలో సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. అలానే శిశు మరణాలు అరికట్టాలంటే తల్లి గర్భం దాల్చిన నాటి నుండి అంగన్వాడి, హెల్త్ సెంటర్ లో పేరు నమోదు చేయించుకోవాలి అన్నారు. అప్పటినుండి బలమైన ఆహారం, మెడిసిన్ ఇవ్వడం జరుగుతుందని తద్వారా పుట్టబోయే బిడ్డకు తల్లికి మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని జిల్లా పిడి ఝాన్సీ రామ్ పడాల్ అన్నారు.3 నెలల లోపు ఎవరికైనా చెబితే గర్భం పోతుంది అనే మూఢనమ్మకాలతో ఉంటే లేటు రిజిస్ట్రేషన్ తల్లి బిడ్డలకు శ్రేయస్కరం కాదన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి





– కారు బోల్తా గంజాయి కేసులో ఇరువురి అరెస్ట్

– డిఎస్పీ సాయి ప్రశాంత్ వెల్లడి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ పేర్కొన్నారు. ఏజెన్సీలో గంజాయి వాహనం బోల్తా కేసుకు సంబంధించి ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ గురువారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు సబ్–డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి. సాయి ప్రశాంత్ ఉత్తర్వులపై రంపచోడవరం సిఐ ఎన్.సన్యాసి నాయుడు, ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో పోలీసులు 200 కిలోలు గంజాయి పట్టుకున్నట్టు డి.ఎస్.పి వెల్లడించారు. రంపచోడవరం మండలం పరిధి నుండి బయట జిల్లాలకు గంజాయి రవాణా జరుగుతున్న సమాచారంపై ఈనెల 14వ తేదీన ఉదయం 7–30 గంటలు సమయంలో చిన్న బీరంపల్లి గ్రామం శివారున ఎన్‌హెచ్ 516ఇ రోడ్ నిర్మాణం జరుగుతున్నందున ప్రక్క రోడ్‌లో దారి ఉన్నందున, సదరు ప్రక్క రోడ్‌లో వాహనం స్పీడ్‌గా వెళ్లినందున అదుపు తప్పి రోడ్ ప్రక్కన తిరగబడిపోయిందన్నారు. వాహనం పూర్తిగా డామేజ్ అయ్యి ఉందని, కాగా కారులో నుండి గంజాయి మూటలు బయటపడి ఉన్నాయని, వాహనం స్పీడ్‌గా బి.వెలమలకోట గ్రామం నుండి ఐ.పోలవరం గ్రామం వైపునకు వస్తూ, క్లోజ్ చేసిన రోడ్‌లోకి వెళ్లినందున కారు డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోయినందున కారు రోడ్ ప్రక్కన తిరగబడిందన్నారు. వెంటనే డ్రైవర్ ప్రమాదానికి గురైన కారును వదిలి అక్కడ నుండి పారిపోయినట్టు తెలిపారు. ఏపి 16 సిఎన్ 7299 కారును, 8 గంజాయి బాగ్స్‌లో, ఒక్కొక్క బ్యాగ్ 25 కిలోలు గంజాయి ఉన్నాయన్నారు. మొత్తం 8 గంజాయి బస్తాల్లో 200 కిలోల గంజాయిని సీజు చేసినట్టు తెలిపారు. అప్పటినుండి ఈ కేసులో ముద్దాయిలు కోసం పాడేరు, చింతపల్లి, నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో నేర స్థలములో వదిలిన వాహనము ద్వారా వారి సమాచారాలు తెలుసుకొని ఈ కేసులో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసామన్నారు. కాగా ఈ కేసులో మిగిలినవారిని త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.

### పెద్దవం, ఐపంగిడీ గ్రామాల్లో కలెక్టర్ కీర్తి చేకూరి పర్యటన

మొదటిపేజీ తరువాయి

చేపట్టడంజరిగిందనీ, వాటికి సంబంధించిన నమూనాలు తదుపరి పరీక్షలు నిమిత్తం విజయవాడ పంపుతున్నట్లు తెలిపారు.పర్యటన నేపథ్యంలో తాళ్లపూడి మండలం పెద్దవం గ్రామానికి చెందిన రైతు జె.సత్యనారాయణ,కొవ్వూరు మండలం ఐ.పంగిడీకి చెందిన రైతు జె.కృష్ణార్జున లతో కలెక్టర్ ముఖాముఖి జరిపారు. గత పది రోజులకు ఇప్పటికే వ్యాధి లక్షణాలు తగ్గుతున్నట్టు రైతులు వివరించారు. వ్యాధి నిర్ధారణ కోసం సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌లో పూర్తిగా పరీక్షించడం జరుగుతుందన్నారు. ఎటువంటి కొత్త కేసులునమో దుకాలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ పర్యటనలో ఆర్డీవో రాణి సుస్మిత,విజయవాడ వి.బి.ఆర్.ఐ. కేంద్రం జాయింట్ డైరెక్టర్ డా.చంద్రమౌళి,సహాయ సంచాలకులు డా.శిరీష, జిల్లా పశు సంవర్ధక అధికారి డా.టి.శ్రీనివాస్, డీడీ సత్యనారాయణ, ఏ.డి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నడు లేని విధంగా మన నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో పదవులు

మొదటిపేజీ తరువాయి

సుభానికి అవకాశం దక్కింది అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపుభిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. సామాన్యులకు సైతం అవకాశ మిచ్చి నియమ నిబద్ధతతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలానే రైతులైే ఉన్న ముగ్గురు సామాజిక వర్గానికి చెందిన వారికి సొసైటీలో స్థానం కల్పించడం జరిగిందన్నారు. సొసైటీ అధ్యక్షులుగా ముప్పన్న కేశవ్,సొసైటీ డైరెక్టర్లుగా మరో ఇరువురు కు అవకాశం కల్పించి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది అన్నారు. సొసైటీ కార్యదర్శి గోపాలకృష్ణ వీరందరితో ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువీకరించడం జరిగింది. ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ పాలన అనేది గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి వ్యత్యాసం ఉందని అలానే గతంలో సొసైటీలో అప్పు పొందాలంటే కాల్లు అరిగేలా తిరిగినా రుణం ఇచ్చేవారు కాదన్నారు.

కొందరికే 10,000 రుణంఇచ్చి రికార్డుల్లో లక్ష రూపాయిలు రాసేవారు అన్నారు. తమ భర్త గిరిజన కులానికి చెందిన వాడైఉండి పట్టా భూమి కలిగి ఉండి వ్యవసాయ పెట్టుబడికి లక్ష రూపాయిలు రుణం కావలసి ఉండి సంవత్సరం అంతా ఆఫీస్ చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం అయింది అన్నారు. మన ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి రైతుకి అవసరానికి తగ్గ రుణం మంజూరు చేసి అదేవిధంగా రుణాలు వసూలు చేసి సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సొసైటీ అధ్య క్షులు కేశవ్‌తో పాటు డైరెక్టర్లకు చూసించారు. అనంతరం ఎమ్మెల్యే ను స్థానిక నాయకులు సొసైటీ పాలక వర్గం, అధికారులు గజమా లతో సత్కరించారు. అలానే ప్రమాణ స్వీకారం చేసిన సొసైటీ అధ్యక్షులు కేశవ్‌ను, డైరెక్టర్లను ఎమ్మెల్యే సత్కరించారు.

### వాడపల్లి దేవస్థానం చైర్మన్ వెంకట్ రాజు

మొదటిపేజీ తరువాయి

ఈనేపథ్యంలో గురువారం తెలుగు దేశం పార్టీ ఐదు దేవస్థానాలకు చైర్మన్‌లు నియమించగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమించింది. నియోజకవర్గంలోని టిడిపి కూటమి నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికైన ముదునూరి వెంకటరాజుకు అభినందనలు తెలిపారు

## నేడు (సెప్టెంబర్ 19) ఉద్యోగుల ఫిర్యాదుల దినోత్సవం

– కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19 వ తేది (శుక్రవారం) సాయంత్రం 4.00 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాల్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.

ఈ ఉద్యోగుల పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల అధిపతులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే గతంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సమర్పించిన వినతిపత్రాల కు సంబంధించిన నివేదికలు, ఏ.టి.ఆర్ ( చర్య అనంతర నివేదిక ) వెంట తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# స్వస్తి నారి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు



పెరవలి, మేజర్ న్యూస్ : కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెప్టెంబర్ 18 వ తేదీ గురువారం స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్, కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, నడిపల్లి గ్రామ సర్పంచ్ బేర సత్యవేణి రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ తేజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచడం మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం పోషకాహారాన్ని ప్రోత్సహించడం కుటుంబాలను స్వశక్తి చేయడం వంటి కార్యక్రమాలు వైద్య సిబ్బంది సహకారంతో చేస్తామని అన్నారు. పెరవలి ఎంపీపీ కార్చెర్ల సీతారామ ప్రసాద్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది.తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుంది అన్నారు. కానూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ హేమరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు మరియు పారా మెడికల్ సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే వైద్య సేవలు. మహిళలలో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్యచికిత్స లను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుంది అన్నారు.మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనత ను గుర్తించి తగిన చికిత్సలను చేయడం.బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్స అందిస్తాము అన్నారు. గర్భవతులను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం,రక్త హీనత కలవారికి చికిత్స చేయడం జరుగుతుంది అన్నారు. గర్భిణులకు ఎమ్సిపి కార్డ్ లు అందజేయడం జరుగుతుంది అన్నారు. పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుంది అన్నారు. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అంద చేస్తాము అన్నారు.యుక్త వయస్సు బాలికలు మరియు మహిళలకు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.

## జగన్ మోహన్ రెడ్డిని కలిసిన మలిరెడ్డి పాపారావు



గండేపల్లి, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వ కలిసిన గండేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ పి నాయకం పల్లి గ్రామానికి చెందిన మలిరెడ్డి పాపారావు. ఈ సందర్భంగా ఆయన విడుదల తీసిన ప్రకటనలో మాట్లాడుతూ తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు భరోసా కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతి గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని చెప్పినట్లు తెలిపారు. ఈయనతో పాటు నియోజకవర్గంలో పలువురు వైయస్సా ర్సీపి నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# వాసవి క్లబ్ సేవా స్ఫూర్తి ఆదర్శనీయం




అనపర్తి, మేజర్ న్యూస్ : సమాజంలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అనపర్తి వాసవి ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిదాయకమని, సమాజ హితానికి చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ నార్కెడుమల్లి సుబ్బారావు అన్నారు. అనపర్తి సమీపంలో గల మల్లంపూడిలో సాయి బాబా వృద్ధాశ్రమంలో అనపర్తి వాసవి ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు మన్యం పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రిజియన్ సందర్శనలో భాగంగా చైర్మన్ నార్కెడమిల్లి సుబ్బారావు సతి సమేతంగా విచ్చేసి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆశ్రమంలో గల 100 మంది వృద్ధులకు సుబ్బారావు దంపతుల చేతుల మీద అన్న వితరణ , బిస్కెట్ పాకెట్స్ ఫ్రూట్, లుంగీలు , టవల్స్, చీరలు అందజేశారు. అంతకు ముందుగా వాసవి ఆదర్శ క్లబ్ సంస్థ ద్వారా వృద్ధులకు సంతోష పరిచే విధంగా గేమ్స్, డాన్స్, గానలహరి ఏర్పాటు చేశారు. .ఈ కార్యక్రమంలో ఆదర్శ క్లబ్ ప్రెసిడెంట్ మన్యం పద్మ , సెక్రటరీ చక్కా గౌరీ, ట్రెసరీ చక్కా సునీత, సి ఎమ్ ఆర్ ఇంచార్జీ వెచ్చ రత్న కుమారి, మెగా ఈవెంట్ ఇంచార్జి గ్రంధి సుజాత , కుమారి, వాసవీయన్స్ పాల్గొన్నారు.

## ఉండూరు పాఠశాలను సందర్శించిన స్వచ్ఛంద్ర స్టేట్ టీమ్...




సామర్లకోట, మేజర్ న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సామర్లకోట మండలంలోని ఉండూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ టీం షేహేంషా ఆధ్వర్యంలో సందర్శించారు. దీని లో పాఠశాలలో గల బాలికలు, బాలురుల జండర్ వైజ్ మరుగు దొడ్ల నిర్వహణ ఎలా ఉంది, త్రాగు నీరు సదుపాయం ఏ విధముగా ఉన్న ది, హ్యాండ్ వాషింగ్ స్టేషన్స్ విత్ సోప్, పాఠశాలలో ట్విన్ బిన్ ఇన్స్టా లేషన్, స్టూడెంట్ లెడ్ స్వచ్ఛత క్లబ్స్, కాంపెయిన్స్, రొటీన్ శానిటేషన్ లాగ్ వెరిఫికేషన్‌ను అదే విధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్, ఒకేషనల్ కోర్స్ ల్యాబ్‌లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరి చారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి 2 పి పుల్ల య్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న కాకినాడ కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని గమనించి ఉద్యోగు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఇంజెక్షన్‌తో ప్రాణం నిలబెట్టిన వైద్యులు

**– ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గుండెపోటు ఇంజెక్షన్**



కొత్తపేట, మేజర్ న్యూస్ : గుండెపోటుతో అత్యవసరంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన ఒక వృద్ధునికి సకాలంలో వైద్యులు స్పందించి వైద్య సహాయం చేసి ప్రాణాన్ని నిలబెట్టారు.కొత్తపేట మండలం వానపల్లి గాంధీ బొమ్మ సెంటర్‌కి చెందిన ఒగ్గు తాతారావు (86)కు గురువారం గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు అతనిని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు.వైద్య పరీక్షల చేసిన వైద్యులు సుమారు 50 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ తక్షణం రోగికి ఇవ్వడం ద్వారా ప్రాణాలను కాపాడారు. ఆస్పత్రిలో వైద్యుడు వంశీ రోగి పరిస్థితిని పరీక్షించి వెంటనే అతనికి ఆసుపత్రిలో ఉన్న టెన్ కే రెల్ 40 ఎంజీ ఇంజక్షన్ ఇవ్వటంతో అతను కొల్కొన్నాడు.ప్రయివేటు ఆసుపత్రిలో ఖరీదైన ఈ ఇంజెక్షన్ ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా దీన్ని అందించారు.వెంటనే అతన్ని మెరుగైన చికిత్స కోసం రాజమండ్రికి తరలించారు. గుండెకు సంబం ధించి అత్యవసరంగా వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో లభించడంతో రోగి బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైద్య సహాయం అందించిన డాక్టర్లకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.దుర్గాప్రసాద్ ఆసుపత్రి సిబ్బందికి వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అందరికీ న్యాయంపై సృజనాత్మక పోటీలు

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో “ జీబర్‌అఎవ టశీతీ చాశ్రీశ్రీ: ఎష్ట్రతీశీబస్త్రష్ట్ ష్త్రవ నావఅం శీట నావస్త్రుశ్రీ చాఅస ” అనే ఏకీకృత అంశంతో జాతీయ ఫోటోగ్రఫీ & ఆర్ట్ షోకేస్ ప్రారంభించబడిందని, పోటీల్లో పాల్గొనదలచిన వారు అక్టోబర్ 1 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయ సహాయం సేవల పరిధి, ప్రభావాన్ని సృజనాత్మకంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం , పోటీల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఈ ఆర్ట్ షోకేస్ పోటీలు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొనడానికి ఆసక్తి ఉన్న ప్రజలు, ఆయా రంగాల్లో ప్రతిభ కలిగిన వారు ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, షార్ట్ వీడియో (గరిష్ట ంగా ఒక నిమిషం నిడివి) సమర్పించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు అక్టోబర్ 1, 2025లోపు తమ దరఖాస్తులతో సృజనాత్మక కృతులను జతచేసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం, జిల్లా కోర్టు, రాజమహేంద్రవరం వారికి అంద జేయవలసిందిగా కోరారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా అందిన ప్రతులను స్క్రీనింగ్ చేసి, రాష్ట్ర న్యాయ సేవా సంస్థ కి పంపనున్నారు.

అక్టోబర్ 6 వ తేదీన రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ఉత్తమ కృతులను జాతీయ స్థాయికి పంపి ప్రదర్శనలో భాగం చేయనున్నట్లు గంధం సునీత తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం మారుమూల ప్రాంతాల ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులను ఈ ఆర్ట్ & ఫోటోగ్రఫీ షోకేస్ ద్వారా వెలుగులోకి తీసుకురావాలని, కావున ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని న్యాయ సహాయం ప్రాముఖ్య తను ప్రజల్లో విస్తృతంగా చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందుకు ఇదొక చక్కటి అవకాశం అని గంధం సునీత పేర్కొన్నారు.

# ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టంపై ప్రస్తావించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశంలో ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం పై ప్రస్తావించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం జీవో నెంబర్ 3 గురించి ఇచ్చిన హామీ గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తేకుంటే ఆదివాసీ ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలుపెడతామని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు హెచ్చరించారు. గురువారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశం గంగవరం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు మొదలైన సందర్భంగా ఆదివాసి ఎమ్మెల్యేలు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ త్రీ స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి 100% ఉద్యోగ నియామకాలు ఏజెన్సీలో స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకొనుటకు తక్షణ కర్తవ్యం ప్రణాళిక మొదలుపెట్టాలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అలాగే 2025 మెగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ఏజెన్సీ పాఠశాలల్లో నియమించకుండా ఉండాలని, ఆ దిశగా ముఖ్యమంత్రి ని, విద్యాశాఖ మంత్రికి ఎమ్మెల్యే లందరూ తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్ని రోజులు కల్లిబొల్లి మాటలు చెప్పుకుంటూ ఆదివాసి నిరుద్యోగులను ఆదివాసి ప్రజానీకాన్ని మోసం చేస్తూ వచ్చారని, ఇకపై ఆదివాసీ ఎమ్మెల్యేల మాటలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మాటలు, ముఖ్యమంత్రి మాటలు ఆదివాసులు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని, ఆ స్థాయికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం దిగజారిపోయిందని ఆయన మండిపడ్డారు. రెండు నెలల్లో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైనప్పుడు, అదే సమయంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి ఆదివాసులకు ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీ తీర్మానం చేసి ప్రత్యేక ఉద్యోగ నియమక చట్టానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఇక ఆదివాసి ఎమ్మెల్యేలు మాత్రం రాజ్యాంగ రిజర్వేషన్ తోటి ఎమ్మెల్యేగా గెలుపొంది దర్జాగా వారి సకల సౌభాగ్యాలు చూసుకుంటున్నారని కానీ ఆదివాసి నిరుద్యోగులు ఆదివాసి ప్రజానీకం ఏమైపోతున్న వాళ్లకి పట్టటం లేదని కేవలం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సాధారణ సంక్షేమ పథకాలను ఏజెన్సీలో ఇన్ని రోజులు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటూ వచ్చారని ఇకపై మీ ఆటలు సాగవని ఆయన హెచ్చరించారు. సంక్షేమ పథకంతో ఆదివాసీల అభివృద్ధి సాధ్యం కాదని విద్యా ఉద్యోగ ఉపాధి వంటి రంగాలలో ఆదివాసులు రాణిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆదివాసి ప్రజాప్రతినిధులపై ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఆదివాసులకు నమ్మకం పోయిందని, ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయిస్తామని నమ్మబలికిన ప్రస్తుత ముఖ్యమంత్రి 2025 డిఎస్సీలో ఏజెన్సీ పాఠశాలల్లోని ఖాళీలను ఎందుకు జనరల్ డిఎస్సి లో కలిపారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ ఆదివాసి ఎమ్మెల్యేలకు కనువిప్పు కలగాలంటే ఆదివాసి నిరుద్యోగులు ప్రజానీకం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మొదలుె ఎట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటంతోనే ఏదైనా సాధించగలమని, నిరుద్యోగులు, ఆదివాసి ప్రజలు బయటకు వచ్చి ఉద్యమించకపోతే ఉన్న చట్టాలు కూడా పోతాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, చోడి ప్రసాద్, కలముల ప్రసాద్ దొర తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా గోవిందపురం గ్రామం ఎంపిక

**– ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గోవిందపురం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గిరిజన కాలనీని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి గురువారం సాయంత్రం అధికారులు,సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రామాలను ఎంపిక చేసి మ్యాజిక్ డ్రైనేజీని నిర్మించేందుకు చర్యలు చేపట్టమన్నారు. ఇందులో ముఖ్యంగా గోవిందపురం గిరిజన కాలనీలో గ్రామంలో ఐదు కిలోమీటర్ల రూ 38 లక్షలతో కాలనీ అంతా మ్యాజిక్ డ్రైన్ లు నిర్మించినట్లు తెలిపారు.మూడు వేల కిలోమీటర్ల పరిధిలో మ్యాజిక్ డ్రైన్ నిర్మించడం జరుగుతుందన్నారు.

సాధారణ డ్రైనేజీ నిర్మాణానికి వంద మీటర్లకు పొడవుకు 5 లక్షల వరకు ఖర్చు అవుతుంటే మ్యాజిక్ డ్రైనేజీ నిర్మాణానికి రూ లక్ష కంటే తక్కువ ఖర్చు అవుతుందన్నారు. దీనివల్ల ఈ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో గ్రామాలలో దోమల బెడద పూర్తిస్థాయిలో తగ్గుతుందన్నారు.

ముఖ్యంగా మన గృహాలలో వాడి నీటితోపాటు, వర్షం నీరు ఈ మ్యాజిక్ డ్రైన్ ద్వారా మరల భూమిలోకి ఇంకింపజేసి నీటిని ఉత్పత్తి చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పెద్దాపురం పట్టణంలో ఈ మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాన్ని,దాని యొక్క ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలో ప్రతి గ్రామంలోనూ ఈ విధానంలోనే డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం కాకినాడ రోడ్ లోని జగ్గంపేట శివారు కోనేటి వద్ద చేపట్టిన పార్కు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

# వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా వెంకట్ రాజు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్)ను నియమి స్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొత్తపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీకి చేసిన సేవలు గుర్తించి వెంకటరాజును వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా సిఫర్సు చేశారు. తెలుగుదేశం పార్టీకి చేసిన సేవకు సత్కారంగా పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ జెండా ఆత్రేయపురం మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి గ్రామాల్లో ఐక్యత తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి వెంకటరాజు విశేషంగా కృషి చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆత్రేయపురం మండలంలో ఏడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సర్పంచ్లుగా ఎన్నికయ్యేందుకు కృషి చేసిన సేవలు పార్టీ అధిష్టానం గుర్తించింది. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా చేపట్టడంతో పాటు, కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటుకు ఏడాదికాలంగా వెంకటరాజు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఐదు దేవస్థానాలకు చైర్మన్‌లను నియమించగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి దేవస్థానం చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమించింది. నియోజకవర్గంలోని టిడిపి కూటమి నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికైన ముదునూరి వెంకటరాజుకు అభినందనలు తెలిపారు.

## హైవేపై వాహనాలు పార్కు చేస్తే కఠిన చర్యలు

– షాప్ యజమాన్లు సరైన పద్ధతిలో పార్కింగ్ చేయించాలి

– ఎస్ఐ శివకుమార్




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:**మండల కేంద్రమైన రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు సెంటర్లో షాపు యజమానులతో గురువారం సాయంత్రం ఎస్ఐ శివకుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హైవే పక్కన ఉన్న షాపుల వద్దకు వచ్చే కస్టమర్లు తమ వాహనాలను హైవే పైనే ఇష్టం వచ్చినట్లు పార్కు చేసి, తమ అవసరాలు తీర్చుకున్న వెంటనే వెళ్లిపోవాలని ఆత్రుతతో వాహనాలను సరైన విధానంలో పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ అంతరాయాలను కలిగిస్తున్నారని, కాబట్టి షాపుల వద్దకు వచ్చే కస్టమర్ల వాహనాలను సరైన పద్ధతిలో పార్క్ చేసుకునే విధంగా షాప్ యజమానులే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. హైవే పై సరైన పార్కింగ్ విధానం లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయ న్నారు. షాప్ యజమానులు అందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## అసంక్రమిత వ్యాధుల కోసం స్క్రీనింగ్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 18 నుండి 30 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం వారి “స్వస్త్ నారీ –సశక్త్ పరివార్ అభియాన్” లో భాగం గా గురువారం గాంధీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో అసంక్రమిత వ్యాధుల కోసం 18 నుండి 30 సంవత్సరాల మహిళలకు స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీవిద్య డాక్టర్లు పూజ (ఎమర్జెన్సీ మెడిసిన్), అశ్విని (డెంటల్ సర్జన్),Dr.కె వి.పి.ఆర్. ప్రభ (యూపీహెచ్సి గాంధీనగర్), రమశ్రీ దుర్గ(యూపీహెచ్సి అమ్మణమ్మ), మరియు రెండు యూపీహెచ్సిల ఎఎన్ఎమ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సెంటర్ జైల్ సూపర్డెంట్ రాహుల్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిను గురువారం ఉద యం స్థానిక కలెక్టర్ కార్యా లయ ఛాంబర్‌లో రాజమ హేంద్రవరం కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఎస్ రాహుల్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ నరసింహ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిను గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసవ్యస్థల సమర్థవంతమైన అమలు వంటి విభిన్న అంశాలపై ఇరువురు అధికారుల మధ్య విశదీకరణ జరిగింది. సమన్వయంతో కలసి ముందుకు సాగి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ, పోలీస్ విభాగాల పాత్రపై సవివరంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతలు కాపాడటమే కాకుండా, పరిపాలనలో పారదర్శకత, శీఘ్ర స్పందన, ప్రజలతో నేరుగా మమేకమయ్యే విధానాలపై దృష్టి సారించేందుకు, జిల్లా అభివృద్ధి, ప్రాధాన్యత అంశాలపై పరస్పరం ఆలోచనలు పంచుకున్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం

**– యల్లమిల్లి టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (సీఎం)**



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** యల్లమిల్లి గ్రామంలో సూరంపాలెం పిహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి – స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీరవెంకటసత్యనారాయణ (యల్లమిల్లిసీఎం)పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అనిఅన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆలోచ నలతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జెడ్ రాగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రోజులపాటు పరీక్షలుఉచితంగానిర్వహిస్తున్నారని అన్నారు. ఈరోజు యల్లమిల్లి గ్రామంలోమహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరిగిందని చిన్నచిన్న సమస్యలనునిర్లక్ష్యం చేయకుండావెంటనేటెస్టులు చేయించుకోవా లని, పేద ప్రజల కోసం ప్రభుత్వం సూరంపాలెం పీహెచ్‌సీ సెంటర్‌లలో సేవలు అందుబాటులో ఉంచిందని చెప్పారు.రక్తహీనత, గుండెజబ్బులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స,రిఫరల్ సేవలు అందిస్తామని తెలిపారు. గర్భిణులకు పోషకాహారం ప్రాముఖ్యతపైకౌన్సిలింగ్,బాలికలకు హీమోగ్లోబిన్ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తామని చెప్పారు.తల్లిఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. మహిళా శక్తి బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. వైద్య సిబ్బందికి యల్లమిల్లిసీఎం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హరిత,సింధు, వై.శ్రీనివాసరావు, టి శ్రీదేవి, ప్రకాష్, రవి, దినేష్, కిషోర్ రోజా,రమేష్, ఉష వైద్య సేవ అందించగా సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి పాల్గొన్నారు.

## చంద్రమాంపల్లిలో స్వస్థ నారీ-స్వసక్త్ పరివార్ - పాల్గొన్న వైద్యులు



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** చంద్రమాంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వస్థ నారీ–స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబుల సూచనల మేరకు పులిమేరు పిహెచ్‌సి వైద్యులు డా.ఎస్.ఎస్.శ్రావణి, డా. వై.ఎం.దీపిక, డా. సిహెచ్.లావణ్యల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు రేలంగి బుజ్జి, ఎఎంసి డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, సీనియర్ నాయకులు కంటిబోయిన వెంకటేశ్వరరావులు పాల్గొని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు. దీనిలో భాగంగా వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెన్న వెంకటేష్, కూటమి నాయకులు పులపా పండు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న వీఆర్‌ఏలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు నాలుగు రోజుల పాటు చేపట్టబోయే వీఆర్‌ఏల ధర్నా గురువారం వీఆర్‌ఏల సంఘ నాయకుల ఆధ్వర్యంలో స్ధానిక తహాశీల్దార్ కార్యాలయం బయట నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘ నాయకులు మాట్లాడుతూ పేస్కేలు అమలు చేయాలని వీఆర్‌ఏలకు వీఆర్వో, అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని నామిని వీఆర్‌ఏలను క్రమబద్దీకరించాలని వారు తెలిపారు.

వీరికి ఆర్ఐ చంద్రశేఖర్, పలువురు వీఆర్వోలు, మండల సర్వే యూనియన్ అధ్యక్షులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు సంఘ నాయకులు దువ్వాపు వీరబాబు, సుందరపల్లి రామలింగేశ్వరరావు, గంపల వీరబాబు, సాయిభువన్, నూకతట్టు వెంకటరమణ, గొర్ల సత్యవేణి, షేక్ బీబీ, మండలంలోని వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే దేవాలయాల ఆస్తులకు రక్షణ

**– స్టేట్ ఆర్ఎస్ ఎస్ కమిటీ మెంబర్, జనసేన లీడర్ సలాది**
**– శ్రీ మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన జనసేన నేత సలాది**
**– పట్టు కండువా వేసి స్వాగతం పలికిన ఈవో జోగా సత్యనారాయణ**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఇంద్రపాలెం గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన పురాతన శ్రీ మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయాన్ని జనసేన సీనియర్ నాయకులు, రాష్ట్ర ఆర్ఎస్ఎస్ కమిటీ మెంబర్ సలాది శ్రీనివాస్‌బాబు సందర్శించి ఆలయ ఈవో జోగా సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈవో పట్టు కండువా వేసి సలాదికి స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని ఆ సుబ్రహ్మణ్యస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దేవాలయాల అస్తులకు రక్షణ, దేవాలయాల అభివృద్ధి జరుగుతుందని, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలనలో ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నాన్నారని అన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**– డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రతీఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం పెద్దాపురం డివిజన్‌లో గండేపల్లి గ్రామంలో ఈ నెల 17 నుండి వచ్చేనెల 2 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వస్థనారీ–స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ స్త్రీల కొరకు అన్ని గ్రామాలలో 104 సంచార చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే తల్లి బిడ్డల ఆరోగ్యం, టీకాలు కార్యక్రమం, పోషణ అభియాన్, యువతల ఆరోగ్యం, రక్తహీనత, నెలసరి పరిశుభ్రత, అంటువ్యాధుల నివారణ, కాన్సర్ వ్యాధుల నిర్ధారణ, క్షయ నిర్ధారణ, మానసిక ఆరోగ్యం, మొదలగు ప్రత్యేక పరీక్షలు ఈ శిబిరంలో ఉచితంగా నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామ కృష్ణ, వైద్యులు డా.కె.వి.ఎన్.నరేష్, డా.సురేంద్ర, డా.ఎన్.దివ్య, డా.అశ్విని, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు రూ.2.75 లక్షలు విలువైన వస్త్ర సమర్పణ



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం నందు ది.22.09.2025వ తేదీ నుండి 02.10.2025 తేదీ వరకూ జరుగు దసరా మహొత్సవములు సందర్భంగా శ్రీ స్వామివారి ప్రధానాలయము, యంత్రాలయం, శ్రీ వన దుర్గమ్మవారి ఆలయము మరియు కనకదుర్గమ్మ వారి ఆలయం మరియు ఇతర ఉపాయములకు ప్రతి సంవత్సరము ఇచ్చు దాత అయిన రావాడ చిరంజీవిరావు దంపతులు, విజయవాడ వాస్తవ్యులు వారు సుమారు రెండు లక్షల 75 వేల రూపాయలు విలువగల వస్త్రములు కానుకగా సమర్పించారు.

# అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం - ఆర్డిఓ శ్రీకర్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషిస్తూ విశేష సేవలు అందిస్తున్న అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ అన్నారు. ఆయన గురువారం ర్యాలీ గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు శ్యామ్ జాదుగర్ చింత శ్యామ్ కుమార్ సౌజన్యంతో మ్యాజిక్ హౌస్‌లో నిర్వహించిన దత్తత శ్రీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో పాల్గొని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థుల పేద కుటుంబాలను అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పి4 కార్యక్రమం ద్వారా దత్తత కార్యక్రమాన్ని ఆర్డీవో పి. శ్రీకర్ విద్యార్థి తల్లిదండ్రులకు నిత్యవసర సరుకులతో పాటు వారి జీవనోపాధికి సహాయపడే పూతరేకులు తయారీ మెటీరియల్, విద్యార్థులకు కావలసిన విద్యాసామాగ్రి అందజేశారు. అనంతరం ఆధునిక ఫిజియోథెరపీ ఉచిత వైద్య శిభిరాన్ని డాక్టర్ మోహిత్, సీతల ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించి అవసరమైన వారికి ఫిజియోథెరపీ మెటీరియల్ మందులను పంపిణీ చేశారు. సుమారు 60 మంది ఫిజియోథెరపీ ఉచిత వైద్య సేవలను వినియోగించుకొన్నారు. మ్యాజిక్ ఫ్యామిలీ నిర్వహిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోని మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, సచివాలయ సిబ్బంది, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు సూర్య చంద్ర రావు, శ్రీకాంత్, తేజశ్రీ, శ్రీధర్, కుమార లక్ష్మి, అన్నపూర్ణ, శ్యామ్ రిషిత్, జాన్విక లు పాల్గొన్నారు.

# 'పోలవరం' నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

– ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. దేవీపట్నం మండలం పెద్ద బీంపల్లి 1, 2, కంబలంపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ సోళ్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం గురువారం పర్యటించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన బాధితులు ల్యాండ్ టు ల్యాండ్, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, కొన్నిచోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి గృహాలు సకాలంలో పూర్తి చేయాలని, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పూర్తిస్థాయిలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వచ్చిన సమస్యల దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిబంధనలు ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు ఇంద్రజిత్ కుమార్, విజయభారతి సాయి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్ రాజ్, డిప్యూటీ తహసిల్దార్ త్రిమూర్తులు, ఆర్ అండ్ ఆర్ అధికారులు, పునరావాస కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు హెచ్చరించారు. గురువారం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్న హిజ్రాలతో ఎస్సై శ్రీ హరి బాబు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిజ్రాల గ్రూపు సభ్యులతో ఆయన మాట్లాడుతూ కొందరు హిజ్రాలు వివాహ కార్యక్రమాలు మరియు ఇతర శుభకార్యాలలో బలవంతపు వసూళ్లు చేపట్టడం, రహదారుల సమీపాలలో నిర్వహిస్తున్న అసాంఘిక కార్యక్రమాల వలన సమాజంలో మీరే చిన్న చూపునకు గురవుతున్నారని అన్నారు. కొందరు గ్రూపులుగా విడిపోయి శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇక మీదట వ్యభిచార కార్యకలాపాలను నీషేది స్తున్నామని. కొంత మంది ప్రస్తుతం జరుగుతున్న దారిదోపిడీలు దొంగతనాలలో హిజ్రాలు పాల్గొన్నారని. అలాంటి చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సభ్యులు అందరూ భిక్షాటన మానుకొని ప్రత్యామ్నాయ జీవనం కొనసాగించాలని.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని వినియోగించుకొని గౌరవంగా బతకాలని ఆయన హిజ్రా గ్రూపలను ఆయన కోరారు. నేటి నుండి హిజ్రాల గణన, సామాజిక పరిస్థితులపై వివరాలు సేకరించి వారి కదలికలపై నిఘా ఉంచుతామని ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు.

## ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సూర్య ప్రకాష్



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వి.సూర్యప్రకాష్ గురువారం బాధ్యతలను చేపట్టారు. సూర్య ప్రకాష్ గుంటూరు జిల్లా ఎర్ర గొండపాలెం ఏరియా ఆసుపత్రి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు రంపచోడవరం ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ శేషారెడ్డి తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రంపచోడవరం ప్రభుత్వాసుపత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ సూర్య ప్రకాష్‌కు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఉపాధి హామీ వేతనాల కోసం ధర్నా

– పనులు కల్పించని ఎఫ్ఏ పనితీరుపై నిరసన



**కరప, మేజర్ న్యూస్ :** ఎండనకా, వాననకా కష్టపడి పని చేస్తున్న ఉపాధి హామీ శ్రామికుల కన్నీళ్లు కరప ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా రూపంలో బయటపడ్డాయి. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రామికులు ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కార్యదర్శి కమిడి సత్య శ్రీనివాస్ పాల్గొన్నారు. సాధారణంగా పనులు చేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలి, కానీ మూడు నెలలు గడిచినా వేతనాలు అందకపోవడంతో ఉపాధి హామీ శ్రామికుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. ఒక్కొక్కరికీ రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు బకాయిలు పేరుకుపోయాయని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని, కనీసం రూ.307 కూలీ కూడా దక్కడం లేదని వారు వాపోయారు. అయితే, ఈ నిరసనలో కొన్ని భిన్నమైన దృశ్యాలు కనిపించాయి. ధర్నా ముగిసిన తర్వాత కూడా శ్రామికులు తమ గోడు వినిపించుకోవడానికి ప్రయత్నించారు. ఉదయం 6 గంటలకే పనులకు వస్తే మధ్యాహ్నం 1 గంట దాటినా ఫీల్డ్ అసిస్టెంట్ మస్తరు వేయడం లేదని ఏపీఓ ప్రభాకర్ రావుకు ఫిర్యాదు చేశారు. ఆయన వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించినా, సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వలేదని ఉపాధి శ్రామికులు నిట్టూర్చారు. ఈ ధర్నాతో తమ కష్టాలు తీరతాయా అని శ్రామికులు తమలో తామే గుసగుసలాడుకోవడం వారి నిస్సహాయతకు అద్దం పట్టింది. ఈ కార్యక్రమంలో మందనక్క జగ్గారావు, దేవు నారయ్య, యర్రంనీడి వెంకటరమణ, శ్రీహరి, దాసరి సింహాద్రి, గుబ్బల విష్ణు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, పేపకాయల వీరభద్రం, కనికెళ్ల అప్పారావు, దెయ్యాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## బాలల సంక్షేమ మరియు బాలల పరిరక్షణ కమిటీ పోస్టర్స్, రిజిస్టర్స్ ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం బాలల సంక్షేమ మరియు బాలల పరిరక్షణ కమిటీ పోస్టర్స్, రిజిస్టర్స్ ఇనగ్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్.లక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని పిల్లల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దాలని దానికోసం ప్రతి నెల మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం గ్రామబాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ మీటింగ్స్ ప్రతి గ్రామంలో జరగాలని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై వేధింపులు లేకుండా ఉండే సమాజంగా కాకినాడ జిల్లాను తయారు చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్.లక్ష్మి, డిసిపిఓ సి.హెచ్.వెం కట్రావు, పిఓ ఐసి శ్రీనివాస్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి .కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు పిఠాపురం మహారాజా పేరు పెట్టాలి

– డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగు భాషకు చిరస్మరణీయమైన రచనలు అందించి, గొప్ప సంస్కరణ వాదిగా తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసిన మహనీయుడు పిఠాపురం మహారాజా అని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు. పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రస్తుత కాకినాడ జిల్లాకు పిఠాపురం మహారాజా పేరు పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.పిఠాపురం మహారాజా రావు సూర్యారావు బహుదూర్ సంఘ సంస్కరణకు,విద్యాభివృద్ధికి, దళిత జనోద్ధరణకు,విశేషంగా కృషి చేసారన్నారు. తెలుగు భాష వికాసానికి శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కవులను రచయితలను శ్రీ కృష్ణ దేవరాయల తర్వాత అదే స్థాయిలో ఆదరించారన్నారు. మహిళా అభ్యున్నతికి విశేషంగా కృషిచేసిన మహనీయుడన్నారు. తెలుగు ప్రాంతంలో సాంస్కృతిక వికాసానికి దోహదం చేసిన వారి పేరును ప్రభుత్వం ఈ జిల్లాకు పెట్టడం సముచితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆదిత్య విద్యాసంస్థలు, పిఠాపురం మహారాజా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ ఐదవ తేదీన పిఠాపురం మహారాజా వారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జాతీయ స్థాయి కథ, కవితా సంపుటాల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.

## బివిసిలో 'ఎనర్జైజ్-2కె25' హ్యాకథాన్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** బోనం వెంకట చలమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, అమలాపురం లోని విద్యార్థుల కోసం నాలుగు రోజులపాటు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎనర్జైజ్–2కె25' హ్యాకథాన్ విజయవంతంగా ముగిసింది. 'మెషిన్ లెర్నింగ్ యూసింగ్ పైథాన్' అంశంపై సెప్టెంబర్ 15 నుండి 18 వరకు అత్యుత్తమంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా విద్యా సాగర్ మేనేజింగ్ డైరెక్టర్ నాగేంద్ర డేటా సైన్స్ ఇంజనీర్లు విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్ రంగంలో అనేక కీలకమైన అంశాలను ప్రాక్టికల్ పరంగా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు కొత్త టెక్నోలోజీస్ నేర్చుకునే అవకాశం లభించింది. కార్యక్రమ ముగింపు సందర్భంగా జరిగిన సెర్మనీలో విభాగాధిపతి రాజగోపాల్, కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జె.వి.జి.రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణరావు, కాలేజ్ యాజమాన్య సభ్యులు విద్యార్థులకు ప్రోత్సాహక వచనాలు పలికారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కే.దుర్గాదేవి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. జె.వి.జి.రామారావు మాట్లాడుతూ, "విద్యార్థులు ఇలాంటి హ్యాకథాన్‌లలో చురుకుగా పాల్గొనడం వలన పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవచ్చు" అన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌కు సుమధ్వ విజయగ్రంథ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ విజయవాడలోని ఉత్తరాది మఠంలో పూజ్య పెజావర్ మఠాధిపతులు విశ్వ ప్రసన్న తీర్థ స్వామీజీని దర్శించి ఆశీర్వాదం పొందారు. అంతకుముందు గవర్నర్‌కు ఉత్తరాది మఠాధికారి సుధాపండితులు కానుగోవి వాసుదేవాచార్ పూర్ణకుంభంతో వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఉత్తరాది మఠం కేంద్ర కార్యాలయం అయిన బెంగళూరు నగరంలో ఇటీవల మఠాధిపతులు సత్యాత్మ తీర్థ స్వామీజీని దర్శించుకున్న ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మఠం తరపున స్వామీజీ శాలువా కప్పి సత్కరించగా జ్ఞాపికను మఠం ప్రధాన పరిపాలనాధికారి సుధా పండితులు విద్యా సింహాచార్ జయతీర్థ విద్యాపీఠ ప్రిన్సిపాల్ సత్యధ్యానాచార్ కట్టి జ్ఞాపికను బహుకరించారని పండితు వాసుదేవాచారు గుర్తు చేశారు. విజయవాడ మఠంలో ఉన్న దక్షిణాభిముఖ ఆంజనేయస్వామిని గవర్నర్ దర్శించుకున్న సందర్భంగా, జగద్గురు శ్రీమద్ ఆచార్య చారిత్రక గ్రంథమైన శ్రీ సుమధ్వ విజయం పుస్తకాన్ని పెజావర్ మఠాధిపతులు విశ్వ ప్రసన్న తీర్థ స్వామీజీ చేతుల మీదుగా విజయవాడ ఉత్తరాది మఠాధికారి సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ అందజేశారు. ఈ సందర్భంగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం, బెంగళూరులో ఉత్తరాది మఠంలో ఉత్తరాది మఠాధిపతి శ్రీ సత్యాత్మ తీర్థ మహాస్వామివారిని దర్శించి ఆశీర్వాదం పొందానని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక ప్రపంచానికి ప్రతిబింబంగా స్వామీజీలు ఎంతో కార్యక్రమాలు చేస్తూ భక్తులను అనుగ్రహిస్తున్నారని గవర్నర్ చెప్పారు. ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ చేస్తున్న హిందూ ధర్మం పరిరక్షణ కార్యక్రమం ఎంతో వైభవంగా ఉన్నాయని, వేద విద్యాభివృద్ధికి స్వామీజీ అందిస్తున్న సహకారం రానున్న తరానికి గొప్ప ఆధ్యాత్మిక సంపదగా పరిఢవిల్లుతుందన్నారు.

ఉత్తరాది మఠాధికారి పండిత కానుగోవి వాసుదేవాచార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రపంచంలో యువత భాగస్వామ్యం ఉండాలన్న భావనతో శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అనేక కార్యక్రమాలను రూపకల్పన చేసి ఆయా ప్రాంతాలలో ఉన్న పండితులచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడమే కాక నిత్య పూజా విధానం కూడా జరిపించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీని ఫలితంగా అనేక నగరాలు, పట్టణాలు, గ్రామాలలో యువత ఆధ్యాత్మికం వైపు దృష్టి దృష్టి సారించడం శుభ పరిణామంగా చెప్పారు. ఆధ్యాత్మిక సంపదకు నిలయమైన భారత దేశ గౌరవ ప్రతిష్టలను కాపాడడంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చూస్తున్న కార్యక్రమాలు విజయవంతానికి స్వామీజీలందరూ తమ తమ ఆశీర్వాదపూర్వక అభినందనలు శు భాకాంక్షలు తెలుపడం మనందరి భాగ్యమని పండిత వాసుదేవాచార్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## సబ్‌జైలును పరిశీలించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్‌జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎన్.శ్రీలక్ష్మీ గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా ముద్దాయిల యోగక్షేమాలను తెలుసుకుని, అనంతరం ముద్దాయిలకు పెట్టే ఆహార పదార్థాలు, మంచినీరు, జైలు పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ రమణబాబు, అడ్వకేట్ ప్రభూజీ, పారా లీగల్ వలంటీర్ డి.లక్ష్మీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో 200మంది విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, యూత్ రెడ్ క్రాస్ వింగ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకువారిచే డిగ్రీ విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సేవా కార్యక్రమాలలో ముందుంటారని, అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయడానికి ప్రతి విద్యార్థికి తన రక్త గ్రూపు తెలుసుకోవడం చాలా అవసరం కనుక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు బృందం వారిచే ఈ పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఇందుకు సహరించిన రాష్ట్ర ఐఆర్‌ఎస్ చైర్మన్ వై డి రామారావుకు, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గ రాజుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, బ్లడ్ బ్యాంకు సాంకేతిక నిపుణులుమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కలిసిన మాజీ మంత్రి తోట నరసింహం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ , జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు శరకణం అచ్చిరాజు (పెద్ద), జగ్గంపేట టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, మలిరెడ్డి పాపారావు తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన డిడిఓ శ్యామల



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా తడి-పొడిచెత్త వేరు చేయడంపై పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎం.శ్యామల గురువారం మండలంలోని సిరివాడ గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహణను పరిశీలించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పనులు ఆమె పరిశీలించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైన్లు, మెయిన్‌రోడ్లులను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని, ఆమె తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. గ్రామంలో పలు వీధులలో డివిల్‌డిఓ శ్యామల తిరిగి చెత్త సేకరణను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ అన్నపూర్ణ, పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## కానూరు అభివృద్ధి పనులతో మంత్రి దుర్గేష్‌కు మెమొంటో



**పెరవలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కానూరు గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ మెమొంటోను తయారు చేయించి మంత్రి దుర్గేష్ పుట్టినరోజు వేడుక సందర్భంగా కానూరు గ్రామ జనసేన అధ్యక్షుడు రంకిరెడ్డి ప్రసాద్ మంత్రి దుర్గేష్ కు వినూత్నంగా అందజేశారు. నిడదవోలు శాసనసభ్యులు మరియు రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ జన్మదినం సందర్భంగా మండలంలోని పలువురు జనసేన నాయకులు కేకులు బొకేలు, పూలదండలతో వెళ్ళగా వెంకీ రెడ్డి మాత్రం వినూత్నంగా ఇచ్చిన ఈ మెమొంటో ను అందుకున్న మంత్రి దుర్గేష్ సంతోషిస్తూ రంకిరెడ్డి వినోత్నంగా ఆలోచిస్తూ ఇచ్చిన ఈ మేమెంటో ను భద్రంగా ఆఫీసులో పెట్టుకుంటానని తెలియజేశారు. వెంకీ రెడ్డి వెంట గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, బూరుగుపల్లి రాజు, కోలా సీతయ్య నాయుడు , చొడవునీడి మూర్తి , కొమ్మిశెట్టి చింటు , బందారు నవీన్. కిరాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో యూరియా సమస్యపై రైతుల అపోహలు నివృత్తి

**- దొమ్మేరు ప్యాక్స్ వద్ద రైతులతో నేరుగా సంభాషణ**

**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడారు. ఇటీవల యూరియా సరఫరా, అందుబాటు పై పలు అపోహలు వ్యాపించడంతో వాటిని తొలగించేందుకు కలెక్టర్ స్వయంగా దొమ్మేరు ప్యాక్స్ వద్దకు చేరుకున్నారు. కలెక్టర్ కీర్తి మాట్లాడుతూ, "ప్రస్తుతం జిల్లాలో రైతులకు అవసరమైనంత యూరియా సరిపడా నిల్వలో ఉందన్నారు. ఎక్కడా యూరియా కొరత లేదనీ , రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. సమయానికి యూరియా అందుబాటులోకి వచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని స్పష్టం చేశారు. పర్యటన నేపథ్యంలో రైతులను ప్రశ్నిస్తూ, వివిధ పంటలలో యూరియా వాడకం, దిగుబడులపై వారికి ఉన్న అనుభవాలను తెలుసుకున్నారు. ఇక్కడ సాగు చేసే పంటలు మార్కెటింగ్, తదితర అంశాలను కూడా రైతుల నుంచి తెలుసుకోవడం జరిగింది. అధిక మోతాదులో యూరియా వాడటం వలన నేల ఆరోగ్యం దెబ్బతినడం, పంటలకు నష్టం కలగడం, దిగుబడి తగ్గడం వంటి అనర్థాలను వివరించారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో, సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత, సొసైటీ అధ్యక్షులు గారపాటి రామకృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు సి.హెచ్. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఏ. గంగాధర్, తహసీల్దార్ ఎం. దుర్గాప్రసాద్, రైతులు, గ్రామ వ్యవసాయ సిబ్బంది, ఆర్ఎస్‌కే, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.